1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 315 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 02 ISSUE : 315 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 11 November 2025 PAGES : 8 PRICE : 3/-

## సీఎం మార్పు ఊహాగానాల వేళ.. సిద్ధూకు సమయం ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 10)

కర్ణాటకలో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. నవంబరులో ఈ మార్పు ఉండొచ్చన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. బెంగళూరు, దిల్లీల మధ్య చక్కర్లు కొడుతున్నారు. ఈనేపథ్యంలో తమతో భేటీ నిమిత్తం సిద్ధూకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమయం ఇవ్వలేదని సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.నవంబర్ చివర్లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. -మిగతా 2లో

## మా డీప్‌ఫేక్ ఫొటోలూ చూశాం: ఏఐ దుర్వినియోగంపై సీజేఐ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 10)

ఈ ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ ఒకటి. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన -మిగతా 2లో

# విశాఖ సదస్సులో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 10)

తొలిసారి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలకు మంచిచెడులు తెలియడం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవగాహనా రాహిత్యం, అనుభవలేమితో సమన్వయం ఉండట్లేదని వ్యాఖ్యానించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పలువురు మంత్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు సీనియర్ ఎమ్మెల్యేలు, నేతలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? ఎలాంటి సమస్యలను అధిగమించి ఈ స్థాయికి వచ్చారనే విషయాలపై కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన అవసరమని చెప్పారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు వరుస విజయాలు కొనసాగించాలంటే లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు.

ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సును కలిసికట్టుగా విజయవంతం చేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి మంత్రీ తమ శాఖల పరిధి ఒప్పందాలకు సంబంధించి బాధ్యతతో వ్యవహరిద్దామని చెప్పారు. మంగళవారం నిర్వహించే ఎంఎస్ఎంఈ పార్కుల కార్యక్రమంలో మంత్రులంతా విధిగా పాల్గొనాలని సూచించారు. తమ జిల్లాల పరిధిలో సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని లోకేశ్ సూచించారు. 20లక్షల ఉద్యోగాల కల్పన హామీని త్వరగా నెరవేరుద్దామన్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష... గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 10)

2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం -మిగతా 2లో

## ఏపీ అభివృద్ధి చెందడం వైకాపాకు ఇష్టం లేదు: ఎంపీ శ్రీభరత్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 10)

విశాఖలో ఈ నెల 14, 15వ తేదీల్లో సీఐఐ సమ్మిట్ జరగనుందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సమ్మిట్‌లో 400 పైగా ఒప్పందాలు కుదురుతాయని.. సుమారు రూ.9 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు అవకాశం ఉందని ఎంపీ అన్నారు. సమ్మిట్ నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాబోయే -మిగతా 2లో

## ఎకో టూరిజం ప్రాజెక్టులతో రైతుల ఆదాయం పెంచండి

వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణలు జరగకుండా చర్యలు

పలమనేరు పర్యటనలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

కుంకీ ఏనుగుల శిబిరం, గజారామం నగరవనం ప్రారంభోత్సవం



(షణ్ముఖ వెలుగు, చిత్తూరు,నవంబర్ 10)

వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. పొలాలపై ఏనుగులు, కోతుల దాడితో రైతులు నష్టపోతున్నారని.. ఇలాంటి సమస్యలున్న ప్రాంతాల్లో 10-12 ఎకరాల్లో ఎకో టూరిజం ప్రాజెక్టులు ఏర్పాటుచేసి అన్నదాతల ఆదాయం పెంచాలని సూచించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో గజరాజుల సంచారం అధికంగా ఉందని.. వీటికి రేడియో కాలర్లు అమర్చి ఎటు వెళ్తున్నాయో ప్రజలకు చెప్పాలన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం -మిగతా 2లో

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు: అయ్యన్న పాత్రుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 10)

గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అప్పట్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ్యన్న సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. "కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర్ఖత్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. -మిగతా 2లో

## అందెశ్రీ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన

ప్రముఖ కవి అందె శ్రీ మృతిపై ప్రధాని మోదీ సంతాపం

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 10)

ప్రముఖ కవి, జన వాగ్గేయకారుడు అందె శ్రీ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు అని అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ఆయన సంతాప సందేశాన్ని విడుదల చేసింది. అందె



శ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయని మోదీ కొనియాడారు. "అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. -మిగతా 2లో

## రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 10)

రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర



గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల సత్య







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 10)**

మండలంలోని చెన్నుపాడు గ్రామం శివారులో ఉన్న సంగమేశ్వర దేవాలయంలో సోమవారం దామచర్ల సత్యనారాయణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ శివుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా వనభోజనాల కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దేవాలయం అభివృద్ధికి ఎంతగానోత తోడ్పడ్డామని ఆయన అన్నారు. పర్యటక శాఖగా అభివృద్ధి చేస్తామని , కూటమి ప్రభుత్వంలో సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపేరు. గత ప్రభుత్వం 5 సంవత్సరాలు అభివృద్ధికి ఎక్కడ తోడ్పడలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మండల అధ్యక్షుడు అనుమోల సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు,జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవికుమార్ మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల నాయకులు గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్ మన్నెం రమణయ్య సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, వెంకట్రావు, ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


# నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామం

**యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు**

**సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్**

**అహర్నిశలు శ్రమిస్తున్నారు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 10)**

కొండపి మండలం నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దేశ, విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కనిగిరి పర్యటనలో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో రూ.7 కోట్ల పెట్టుబడులతో ఎంఎస్ఎంఈ పార్కుకి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా కొండపి నియోజకవర్గంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు కొండపి నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## మా డీప్‌ఫేక్ ఫొటోలూ చూశాం: ఏఐ దుర్వినియోగంపై సీజేఐ

వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**ఏఐ-జనరేటివ్ ఏఐ :** ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫోటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించగలుగుతుంది.

## ఏపీ అభివృద్ధి చెందడం వైకాపాకు ఇష్టం లేదు: ఎంపీ శ్రీభరత్

వారం రోజుల్లో అనేక శంకుస్థాపనలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైకాపా నేతల తీరుపై ఎంపీ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకంగా వైకాపా నేతల వ్యవహార శైలి ఉందని అసహనం వ్యక్తం చేశారు.

'ఏపీ అభివృద్ధి చెందడం వైకాపాకు ఇష్టం లేదు. పెట్టుబడులు రావడం వారికి నచ్చడం లేదు. పేదలను పేదరికంలోనే ఉంచడం ఆ పార్టీ సిద్ధాంతం. పేదలకు మేలు చేసే పథకాలను రద్దు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ వైకాపా నేతల తీరులో మార్పు కనిపించడం లేదు. అభివృద్ధి అంటే వైకాపాకు తెలియదు. విరగ్గొట్టడం.. నాశనం చేయడంలో పీహెచ్‌డీ చేసిన పార్టీ వైకాపా. విశాఖలో ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో ఆ పార్టీ నేతలు ర్యాలీలు నిర్వహించడం దేనికి సంకేతం? ఆ పార్టీ తీరును ప్రజలు గుర్తించాలి" అని ఎంపీ భరత్ అన్నారు.

## అందెశ్రీ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన

ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అంటూ మోదీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎకో టూరిజం ప్రాజెక్టులతో రైతుల ఆదాయం పెంచండి

ముసలిమడుగులో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదివారం పర్యటించారు. కుంకీ ఏనుగుల శిబిరం, గజారామం నగరవనం ప్రారంభోత్సవంతో పాటు ఏనుగుల గుంపు నిరోధక కంచె ఏర్పాటుకు పునాదిరాయి వేశారు. ఏనుగుల విన్యాసాలు చూసి, వాటికి శిక్షణ ఇచ్చిన మావటీలకు రూ.50వేలు అందజేశారు. తొలుత అటవీశాఖ కన్జర్వేటర్ యశోదాబాయి ఏనుగుల కారణంగా అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన, తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వన్యప్రాణులు-మానవుల మధ్య సంఘర్షణల నివారణకు చేపడుతున్న చర్యలు చెప్పి, ర్యాపిడ్ రెస్పాన్స్ వ్యాన్లు, నూతన సాంకేతికత, వన్యప్రాణుల ట్రాకింగ్.. ఇలా 11 పాయింట్లతో నివేదిక తయారుచేసినట్లు చెప్పగా ఈ నెల 18న వీటిపై కూలంకషంగా చర్చించడానికి సమావేశం ఏర్పాటుచేయాలని ఆయన ఆదేశించారు.

**గడువు నిర్దేశించుకోకుంటే జాప్యం**

హనుమాన్ ప్రాజెక్టు ప్రజంటేషన్ సందర్భంగా.. రాష్ట్రంలో ఆరు ఏనుగులకు రేడియో కాలర్ అమర్చడానికి కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని యశోదాబాయి తెలిపారు. కర్ణాటకలో ఇలా చేశారని, మన రాష్ట్రంలోనూ త్వరలోనే అమర్చి.. ఏనుగుల జాడ గుర్తించి జనావాసాలకు వెళ్లకుండా చేసి ప్రాణనష్టం తగ్గిస్తామన్నారు. ప్రతి పనికీ నిర్ణీత సమయం నిర్దేశించుకోకుంటే జాప్యం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆరునెలల్లో చేస్తామని చెప్పగా కొంత వేగంగా చేయాలని సూచించారు. ఏనుగుల కారణంగా నష్టం తలెత్తితే యాప్‌లోనే వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారులు వివరాలు నమోదు చేస్తే త్వరగా పరిహారం ఇచ్చేందుకు చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడించారు.

**కోతులు పట్టుకోవడం సాధ్యమేనా?**

కోతుల కారణంగానూ పంట నష్టం జరుగుతోందని, వాటిని పట్టుకుని స్టెరిలైజ్ చేస్తామని యశోదాబాయి తెలపగా వాటిని పట్టుకోవడం సాధ్యమేనా? అని పవన్ ప్రశ్నించారు. ఈ పని చేయడానికి కొందరు ఉన్నారని ఆమె సమాధానమిచ్చారు. పాముల విషయం వచ్చినప్పుడు పంచాయతీల్లో 'సర్పమిత్ర'ల సేవలువినియోగించుకుంటామని పేర్కొన్నారు. జిల్లా అటవీశాఖ అధికారులు వీరికి గుర్తింపు ఇస్తే మరింత ఉత్సాహంతో పనిచేస్తారని పవన్ సూచించారు.

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు: అయ్యన్న పాత్రుడు

నా ఎదుట అసెంబ్లీలో 'అధ్యక్షా' అని సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష... గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## సీఎం మార్పు ఊహాగానాల వేళ.. సిద్ధూకు సమయం ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం

ఈ క్రమంలో సిద్ధరామయ్య దిల్లీకి వెళ్లనున్నారు. ఒక పుస్తక విడుదల కార్యక్రమంలో పాల్గొనున్నారు. అప్పుడే సీనియర్ కాంగ్రెస్ నేతలతో భేటీ అయ్యేందుకు సమయం కోరగా, ఆ సమావేశం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు స్పష్టంచేసిందని సమాచారం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు వార్తలు రావడం గమనార్హం. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించినా.. సిద్ధూ తన ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తంచేశారు. "మరో రెండున్నరేళ్లు మన పార్టీనే అధికారంలో ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌కే ఓటు వేస్తారనే నమ్మకం నాకు ఉంది" అని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇదిలాఉంటే, సీఎం క్యాంప్‌నకు చెందిన ఎమ్మెల్యే రాఘవేంద్ర హిట్నాల్.. ఎమ్మెల్యేలు, మంత్రులకు దిల్లీలో విందు ఏర్పాటు చేశారు. తన సోదరుడు, ఎంపీ రాజశేఖర హిట్నాల్ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎవరు సిద్ధూ వైపు ఉన్నారనే బలప్రదర్శన కోసం దీనిని నిర్వహించినట్లు అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు.. వారం వ్యవధిలో రెండుసార్లు డీకే శివకుమార్ దిల్లీ పర్యటనకు వెళ్లారు. 'ఓట్ చోరీ' అంశంలో భాగంగా ఆయన దేశ రాజధానిలో పర్యటిస్తున్నారు.

కాగా.. ముందుగా ఇచ్చిన హామీకి అనుగుణంగా పార్టీ తనకు ఏ క్షణంలో అయినా ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తారని డీకే శివకుమార్ భావిస్తున్నారు. తొలివిడత కూర్పులో ముఖ్యమంత్రికి మద్దతుగా ఉన్న నాయకులకే మంత్రివర్గంలో చోటు దక్కింది. ఈసారి కూర్పులో తనకు మద్దతుగా ఉండే నాయకులకు పెద్దపీట వేసే దిశలో ఉప ముఖ్యమంత్రి పావులు కదుపుతున్నారు. బిహార్ ఫలితాలు వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్తానని ప్రకటించారు. రాహుల్ లేకుండా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు లేకపోవడంతో అంతకుముందే జాబితాను పార్టీ అధిష్ఠానానికి పంపించాలని డీకే భావిస్తున్నారు.

# మొంథా తుఫానుకు నష్టపోయిన జిల్లా ప్రజలను ఆదుకోవాలి

## కేంద్ర పరిశీలన కమిటీకి సిపిఎం బృందం అర్జీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**

మొంథా తుఫానుకు నష్టపోయిన ప్రకాశం జిల్లా ప్రజలను ఆదుకోవాలని కేంద్ర బృందం సభ్యులను సోమవారం సిపిఎం బృందం కలిసి విన్నవించారు. ప్రకాశం జిల్లాలో ముంథా తుఫాను వంటి విపత్తులు వచ్చినా భవిష్యత్తులో ఎటువంటి ముప్పుకు గురి కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాను తీవ్రంగా నష్టపరిచిందని రెండు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు సగటున 18.40 సెంటీమీటర్ల వర్షం కురిసిందని, అనేక మండలాల్లో 20 నుండి 26 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని. దీనితో ముంపు సమస్య తీవ్రంగా ముందుకు వచ్చిందన్నారు. దీనితో రహదారులు కోతకు గురైనాయి,రోడ్లపై నీళ్ళు పారాయి, రాకపోకలు స్థంభించాయి, లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగాయి, వీటిపై తక్షణ అధ్యయనం అవసరమని ముంపుకు కారణంపై పూర్తిస్థాయిలో పరిశీలన చేసి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఒంగోలు పట్టణంలోనే 50 కాలనీలకు పైగా ముంపుకు గురైనాయని, రహదారులు చెరువులను తలపించాయని, నీళ్ళు పోయే మార్గాలు మూసుకు పోవడం వల్లనే సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాలలో ఇళ్ళు పొలాలు ముంపుకు గురయ్యాయని, పశ్చిమాన ప్రత్తి, మిర్చి, సజ్జ ఇతర పంటలకు భారీ నష్టం జరిగిందని తెలిపారు. ప్రకాశం జిల్లా పరిధిలో 12,196 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బ తిన్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని. 16,506 మంది రైతులు బాధితులుగా తేల్చారని. ప్రత్తి, మిర్చి పంటకు భారీ నష్టం జరిగిందని, ఎకరాకు ప్రాంతాలను బట్టి 50వేల నుండి 1లక్ష వరకు పెట్టుబడి పెట్టారని,



ఈ తుఫానుకు అంతా నీటిపాలైందని, 8,087 హెక్టార్లలో ప్రత్తి దెబ్బతిన్నదని ఈ మొత్తం పరిస్థితిని పరిశీలించి తక్షణం క్రింది సూచించిన చర్యలు చేపట్టవలసినదిగా కోరారు. తీవ్రంగా పంటలు నష్టపోయిన పశ్చిమ ప్రాంతంలో పర్యటన జరపాలని, నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం అందిచాలన్నారు. ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని రీసర్వే చేసి వారందరికీ నిత్యావసర వస్తువులతోపాటు 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఒంగోలు నగర పాలక సంస్థ కేవలం 1500 కుటుంబాలను మాత్రమే గుర్తించిందని. మా పరిశీలనలో షుమారు 50 కాలనీలు, 10వేల కుటుంబాలు ముంపుకు గురయ్యాయన్నారు. పోతురాజు కాల్వ, నల్లవాగును పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి నీరు పారుదలకు ఆటంకాలు లేకుండా చేయాలని, వివిధ కాలనీల నుండి నీరు పోతురాజు కాల్వకు చేరేలా కాలువలు, కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. కొత్తపట్నం మండలం తేటుపురం, గుండమాల దగ్గర నీరు సముద్రంలో చేరే మార్గాలను ఆక్రమించి రొయ్యల చెరువులు సాగుచేస్తున్నారని, ఈ ఆక్రమణలను తొలగించాలన్నారు. మొంథా తుఫాను వలన నష్టపోయిన రోడ్లు వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాలన్నారు. చిన్నపాటి వర్షాలకే రవాణా స్థంభనకు కారణమౌతున్న పాత బ్రిడ్జిలను గుర్తించి వాటి స్థానంలో క్రొత్త బ్రిడ్జిలను నిర్మించాలని తెలిపారు. మొంథా తుఫాను కారణంగా మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు. మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన ఇళ్ళు, పశుసంపదకు నష్టపరిహారం అందిచాలని కేంద్ర బృందాన్ని కోరారు. కేంద్ర బృందం సభ్యులను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి రఘురామ్ పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



# పరిశ్రమల ద్వారానే ఉద్యోగ, ఉపాధి కల్పన అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 10)**

కూటమి ప్రభుత్వం నెలకొల్పబోయే పరిశ్రమల ద్వారానే ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం (తరువాయి 4లో...)

# చేసిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలి

### అరుపులు, కేకలతో దద్దరిల్లిన మండల సమావేశం

### బైఠాయించి నిరసన తెలిపిన సర్పంచులు, సమావేశం వాయిదా



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 10)**

చేసిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలని అరుపులు, కేకలతో మండల సర్వసభ్య సమావేశం దద్దరిల్లిపోయింది. మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి సర్పంచులు చేసిన పనులను సంబంధిత అధికారులు పరిశీలించి బిల్లులు చేస్తారు అని మాట్లాడుతుండగానే మండల స్థాయిలో సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం చేసిన పనులకు ఎంబుక్‌లు సెక్రటరీలకు అందజేసినప్పటికీ బిల్లు ఇంకా చెల్లించకపోవడంతో సంబంధిత అధికారుల పై సమావేశంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులందరు ఆగ్రహించి మూకుమ్మడిగా (తరువాయి 4లో...)

# నేనే రాజు....నేనే మంత్రి గా ఏపీఓ రమణి వ్యవహారం

### తర్లుపాడు ఉపాధి హామీ కార్యాలయంలో కలకలం

### ఫీల్డ్ అసిస్టెంట్‌ల ప్రమేయం లేకుండా

### బిల్లులు చేస్తున్న టిఏ శివారెడ్డి, సిఓ నాగార్జునరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 10)**

తర్లుపాడు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపీఓ (అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్) రమణి వ్యవహార శైలి పై ఫీల్డ్ అసిస్టెంట్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏపీఓ రమణి 'నేనే రాజు.... నేనే మంత్రి' అన్నట్లుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్‌ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దౌర్జన్యం చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్‌ల (తరువాయి 4లో...)



# జిల్లాకు కల్గిన నష్టం అర్థం చేసుకోగలం కేంద్ర బృందం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)**

మొంథా తుఫాను వలన ప్రకాశం జిల్లాకు కలిగిన నష్టాన్ని అర్థం చేసుకోగలమని కేంద్ర బృందం తెలిపింది. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టం గురించి ప్రభుత్వానికి నివేదిస్తామని భరోసా ఇచ్చింది. ఈ తుఫాను వలన జిల్లాలో జరిగిన నష్టాన్ని





పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులతో నియమించిన కమిటీ సోమవారం జిల్లాలో పర్యటించింది. పి పౌసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్‌లతో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ కూడా వచ్చారు. ముందుగా ఒంగోలు నగరంలోని ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్ కు రాగా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు స్వాగతం పలికి ప్రకాశం భవనానికి తీసుకుని వచ్చారు.

జిల్లా అంతటా నష్టం.....జిల్లాలో ప్రధానంగా వ్యవసాయము - దాని అనుబంధ రంగాలు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ - ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్లు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఒంగోలు నగరం పైనా ఈ తుఫాను తీవ్ర ప్రభావం చూపినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నష్టాన్ని తెలిపేలా గ్రీవెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కేంద్ర బృందం వీక్షించింది. వీటికి సంబంధించిన వివరాలను స్వయంగా కలెక్టర్ వారికి వివరించారు. అనంతరం తుఫానుకు ముందు పరిస్థితి (తరువాయి 4లో...)



## సమాజంలో ఎవరూ న్యాయానికి దూరం కాకూడదు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

సామాజికంగా అసమానతలతో కానీ ఆర్థికపరమైన వ్యత్యాసాల వల్ల గాని సమాజంలో ఎవరు న్యాయానికి దూరం కాకూడదని ఉద్దేశంతో న్యాయ సేవ అధికార సంస్థలు స్థాపించబడ్డాయని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను పొంది ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్స్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం ఒంగోలు పట్టణంలోని బాలాజీ నగర్ లోని మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అవతరణ కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని ప్రతి ఒక్క విద్యార్థి కూడా చిన్నతనం నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా భవిష్యత్తులో రాబోయే ప్రమాదాలను గ్రహించవచ్చని తద్వారా క్రమబద్ధమైన జీవితాన్ని ఆచరించవచ్చని అన్నారు. దేశ స్థాయిలో నల్సా మరియు రాష్ట్రస్థాయిలో సల్సా జిల్లాని స్థాయిలో డిఎల్ఎస్ఏ, మండల స్థాయి కమిటీలు ఉన్నాయని చట్టపరమైన సమస్యల పరిష్కారం కోసం వీటిని ఆశ్రయించి తగిన విధంగా పరిష్కారం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న, అధ్యాపక అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కార్తీక వన సమారాధన మహోత్సవం









(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 10)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కార్తీక వన సమారాధన మహోత్సవం కళాశాల విద్యా కమీషనరేట్ వారి ఆదేశానుసారం స్థానిక జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడు లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సిబ్బంది విద్యార్థులను స్థానికంగా ఉన్న నర్సరీకి తీసుకెళ్లి మొక్కల గురించి అందులోని ఔషధ విలువల గురించి, అవి పర్యావరణానికి, మానవాళికి ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించారు. తర్వాత కళాశాల ఆవరణలో తులసి మరియు ఉసిరి మొక్కలను ప్రిన్సిపల్ నాటడం జరిగింది. తర్వాత విద్యార్థులకు మొక్కలలోని ఔషధ గుణాల గురించి వివరించడం జరిగింది. అనంతరం సిబ్బంది, విద్యార్థులందరికీ అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లాకు కల్గిన నష్టం అర్థం చేసుకోగలం కేంద్ర బృందం













ఏ విధంగా ఉన్నదీ, తుఫాన్ సమయంలో ఎలాంటి పరిస్థితి తలెత్తిందీ, తుఫాను తర్వాత పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు తీసుకున్న చర్యలను తెలియజేసేలా ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను కూడా కేంద్ర బృందం వీక్షించింది.

**అన్ని విధాలుగా నష్టపోయారు...**

ఈ తుఫాను వల్ల రైతులతోపాటు చేపలు, రొయ్యల చెరువులు సాగు చేస్తున్నవారు కూడా తీవ్రంగా నష్టపోయినట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ కేంద్ర బృందానికి తెలిపారు. అల్లూరు, కొప్పోలు రొయ్యల చెరువులను కేంద్ర బృందం పరిశీలిస్తుండగా తుఫాన్ సమయంలో నెలకొన్న పరిస్థితి, వీటి సాగుదారులు నష్టపోయిన విధానాన్ని వారు వివరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను బృందానికి అందజేశారు. ఇతర రంగాలపై చూపిన నష్ట ప్రభావాన్ని కూడా వారు వివరించారు. పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి బాధితులను ఆదుకునేలా అవసరమైన సహాయం అందించేలా చూడాలని కోరారు.

**మొత్తం కోల్పోయారుగా....**

కేంద్ర బృందం అల్లూరులోని వరి పొలాలను సందర్శించింది. నీరు నిలిచిపోవడం వలన వేర్లతో సహా కుళ్లిపోయిందని రైతులు వాపోయారు. అంతా అనుకూలిస్తే సంక్రాంతి సమయానికి పంట చేతికొచ్చేదని, ఇప్పుడు పరిస్థితి తారు మారైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరి దుబ్బులను తెచ్చి చూపించగా మొత్తం కోల్పోయారుగా అని కేంద్ర బృందం సభ్యులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అల్లూరు చెరువును బృందం పరిశీలించింది. తుఫాను సమయంలో ఈ చెరువు కట్టకు గండి పడే పరిస్థితి తలెత్తగా, జిల్లా యంత్రాంగం అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చిన తీరును వారు పరిశీలించారు. నీటి ఉధృతికి ఈ మార్గంలోని కల్వర్టు దెబ్బతిన్న విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులు ఈ సందర్భంగా వారికి వివరించారు.

**పత్తి పై అధిక ప్రభావం....**

నాగులుప్పలపాడులో దెబ్బతిన్న పత్తి పంటను ప్రతినిధుల బృందం పరిశీలించింది. పంట పూర్తిగా దెబ్బతిందని, వేర్లకు ఫంగస్ వ్యాపించడం వలన పొలంలో మరో పంట వేసే అవకాశం కూడా ఈ సీజన్లో లేదని రైతులు చెప్పారు. ఈ సమయంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఈ బృందానికి వివరించారు. పశ్చిమ ప్రాంతంలో ఈ నష్టం అధికంగా ఉన్నట్లు తెలిపారు. పత్తి 8313, వరి 1557, సజ్జ 1388, మొక్కజొన్న 1260 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు చెప్పారు. వీటితో పాటు మినుములు 26, వేరుశనగ 17, కందులు 89 హెక్టార్లలో నష్టపోయినట్లు వివరించారు. మొత్తంగా వివిధ రకాల పంటలు జిల్లాలో 12570 హెక్టర్లలో దెబ్బతిన్నట్లు చెప్పారు.

**ఆదుకోండి....**

కేంద్ర బృందం గ్రీవెన్స్ హాలుకు వచ్చినప్పుడు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజా సంఘాల నాయకులు కూడా కలిశారు. జిల్లాకు జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకునే చూడాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు.

# నేనే రాజు....నేనే మంత్రి గా ఏపీఓ రమణి వ్యవహారం

ఆరోపణల ప్రకారం ఏపీఓ రమణి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. టర్మినేషన్ లేకుండా తొలగింపు, టర్మినేషన్ ఉత్తర్వులు లేకుండానే ఫీల్డ్ అసిస్టెంట్‌లను వాట్సాప్ గ్రూపుల నుంచి తొలగించడం చేస్తుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లకు కూడా హాజరుకాకుండా నిరోధించడం, కార్యాలయంలోకి విధులు నిర్వహించడానికి వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఉద్దేశించి 'ఆఫీసులోకి రావడానికి నీవెవరు?' అంటూ దురుసుగా మాట్లాడటం.

టర్మినేషన్ కాని ఫీల్డ్ అసిస్టెంట్‌ల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలు కూడా ఉన్నాయి. తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ ఏపీఓ బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్‌లు వాపోతున్నారు.

**కలుజువ్వలపాడులో అవకతవకలు, వివాదం**

కలుజువ్వలపాడు పంచాయతీ పరిధిలోని ఓబాయిపల్లి గ్రామంలో జరిగిన పండ్ల మొక్కల పెంపకం బిల్లుల చెల్లింపు వ్యవహారం ఈ వివాదానికి మూలకారణమైంది. ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం లేకుండానే చనిపోయిన మొక్కలు గల లబ్ధిదారులకు కూడా బిల్లులు చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. వర్క్ ఐడీలు 1383590, 1391507 లకు ఎఫ్‌టీఓ చేశారని సమాచారం. మొక్కలు బతికి ఉన్న నిజమైన రైతులకు మాత్రం ఎఫ్‌టీఓ చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని, న్యాయం జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎఫ్‌ఏ పై దురుసు ప్రవర్తన:**

ఈ విషయంపై విచారణ నిమిత్తం కార్యాలయానికి వచ్చిన కలుజువ్వలపాడు ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డిని ఏపీఓ రమణి 'నువ్వు ఎవరు నన్ను అడగడానికి? ఆఫీస్ లోనుంచి బయటకు పో అంటూ రెచ్చిపోయినట్లు తెలిసింది.

సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలోనే ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి పై ఏపీఓ రమణి వాగ్వాదానికి దిగారు.

ఈ గందరగోళం జరుగుతున్నా కూడా ఎంపీడీఓ కార్యాలయం అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప, ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల చెల్లింపులో అక్రమాలకు టీఏ (టెక్నికల్ అసిస్టెంట్) శివారెడ్డి, సీఓ (కమ్యూనిటీ ఆర్గనైజర్) నాగార్జునరెడ్డి కూడా ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు ఇవ్వనిదే బిల్లు చేయనంటూ టీఏ శివారెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపణ.

**మధ్యవర్తిత్వం....**


సీఓ నాగార్జునరెడ్డి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని, లంచం ఇవ్వలేదనే నెపంతో బతికి ఉన్న మొక్కలు గల రైతులకు బిల్లులు చెయ్యడం లేదని ఎఫ్‌ఏ రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

**ఎఫ్‌ఏ పై నిందలు:**

సీఓ, టీఏ కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం లేకుండా బిల్లులు చేసి, ఆ తప్పును ఎఫ్‌ఏ రామకృష్ణారెడ్డిపై నెడుతున్నారని, రైతులను తనపైకి కమ్మిస్తున్నారని ఎఫ్‌ఏ ఆవేదన చెందారు. గతంలో కూడా ఏపీఓ రమణి పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లను, ఒక టెక్నికల్ అసిస్టెంట్‌ను ఇబ్బందులకు గురి చేసి కార్యాలయానికి రాకుండా చేసిన చరిత్ర ఉందని ఫీల్డ్ అసిస్టెంట్‌లు గుర్తు చేశారు. ఈ తాజా పరిణామాలపై జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# చేసిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలి

అరుపులు, కేకలతో వాగ్వివాదానికి దిగడంతో సమావేశం దద్దరిల్లిపోయింది. అనంతరం జడ్పీటిసి సభ్యురాలు వెన్న ఇందిరా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి దోహద పడాల్సిందిపోయి, ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు తొత్తులై గ్రామ సర్పంచులకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే వారికి ఊడిగం చేయాలని సూచించారు. మండల స్థాయి అధికారుల పనితీరు పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. జడ్పీటిసి నిధులు వచ్చినప్పటికీ కూడా ఆ పనులను చేయకుండా అడ్డుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఏది అయినప్పటికి అధికారులు, ప్రజాభివృద్ధికి సహకరించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు పనితీరు మార్చుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని హితువు పలికారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకు పెద్ద మస్తాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచులుగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి పంచాయతీ అధికారుల ఆమోదం మేరకు గ్రామ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ బిల్లులు ఆపడం ఎంత వరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే, కూటమి ప్రభుత్వం కూడా మొండి చేయి చూపడంతో అప్పుల బాధలు తాళలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశాడు. 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చి నెలలు దాటినప్పటికీ ఎవరికీ బిల్లులు చేయకుండా జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన అధికారులను నిలదీశారు. ఇప్పటికే పారిశుధ్య కార్మికులకు గ్రామంలో చేసిన పనులకు చిల్లి గవ్వ కూడా ఇవ్వక పోవడంతో పేదలు ఏమి తిని పని చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు పోడియం ముందు బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. సమావేశంలో సర్పంచుల సమస్యల పై చర్చ జరపాలని నిలదీశారు. దీంతో ఎంపీడీవో అన్నమ్మ ఏమి చేసేది లేక జనరల్ బాడీ సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## పరిశ్రమల ద్వారానే ఉద్యోగ, ఉపాధి కల్పన అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద చెర్లోపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్క్‌ను ప్రారంభిస్తారన్నారు. ఇక్కడ నేడు ప్రారంభించే పార్క్‌తో పాటు రాష్ట్రంలో సుమారు 50 ఎంఎస్ఎంఈ పార్కులను వర్చువల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారు. ఇప్పటికే తన చొరవతో రిలయన్స్ యూనిట్ భూమి పూజ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. మంగళవారం ఇక్కడ జరిగే సదస్సులో 7.70 లక్షల ఉద్యోగాలకు సంబంధించి చంద్రబాబు మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. ఐటీ శాఖా మంత్రి లోకేష్ చొరవతో పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా విదేశీయులతో కలసి మాట్లాడటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఉండాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కనిగిరిని పారిశ్రామిక హబ్‌గా ఏర్పాటు చేయడానికి, తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఎమ్మెల్యే వెంట కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, రాచమల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 16న శ్రీ కాటమరాజు కార్తిక వనభోజనాలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 10)

శ్రీ వేణుతల కాటంరాజు గంగా భవాని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా నియమించబడినటువంటి ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు యాదవ్‌ని మార్కాపురం బీసీ భవన్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. కాటంరాజు ఆలయ సందర్శన చేసిన అనంతరం జరిగినటువంటి కార్యక్రమంలో ఈ నెల 16వ తేదీన ప్రకాశం జిల్లా స్థాయి యాదవ్ కార్తిక వనభోజనాల నిర్వహణ గురించి చర్చించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ ఇంతవరకు ఒంగోలు కేంద్రంగా కొత్తపట్నం సముద్రతీరాన భారీ స్థాయిలో జిల్లా యాదవులందరి మద్దతుతోటి కార్తీక వనభోజనాలను నిర్వహించే వారమని, ఈ సంవత్సరం జిల్లాలోని పలువురి కోరిక మేరకు యాదవుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద దేవస్థానం వారు నిర్వహించే కార్తీక వనభోజనాలను జిల్లా స్థాయిలో నిర్వహించాలని తీర్మానించామన్నారు. అందుకు సంబంధించి సోమవారం ఆలయ పరిసర ప్రాంతాలన్నీ సందర్శించి ఏర్పాట్ల గురించి సంబంధిత వ్యక్తులతో చర్చించామని తెలిపారు. కనిగిరి, కందుకూరు, ఒంగోలు, దర్శి, అద్దంకి, చీరాల ప్రాంతాల నుండే కాక నూతనంగా ఏర్పాటు కాబోయే మార్కాపురం జిల్లాలో అంతర్భాగమైనటువంటి మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల నుంచి కూడా అధిక సంఖ్యలో యాదవ సంఘీయులందరూ కూడా 16వ తేదీ జరగబోతున్నటువంటి కార్తీక సమారాధనకు భారీ స్థాయిలో హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీలలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గం ఏ పార్టీ అధికారంలో ఉన్న పూర్తి స్థాయిలో తగిన గుర్తింపును పొందలేకపోతున్నారన్నారు. రానున్న రోజుల్లో వస్తున్నటువంటి మార్పులకు అనుకూలంగా కుల గణన చేసి బీసీ జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు గాని ఇంకేదైనా ఉన్నతమైనటువంటి పదవులు గాని కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల వారు యాదవ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా చూసే సంప్రదాయాన్ని మానుకొని మాలాంటి వారికి అవకాశాలు ఇచ్చినట్టుగానే రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి యాదవ సామాజికవర్గ నాయకులు వివిధ పార్టీల్లో ఉన్నప్పటికీ ఆయా పార్టీలలో తగిన గుర్తింపు, గౌరవం ఇస్తూ ఉండాలని విన్నవించారు. అంతే కాకుండా నూతనంగా ఏర్పాటు కాబోతున్నటువంటి మార్కాపురం జిల్లాకు ఇక్కడున్నటువంటి బీసీ సామాజిక వర్గం వారు ఎక్కువ మంది ఆరాధించే శ్రీ కాటమరాజు పేరును జిల్లాకు పెట్టాలన్నటువంటి డిమాండ్ తరచుగా వినిపిస్తుందని, రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు ఎక్కడలేని విధంగా యాదవ సామాజిక వర్గాన్ని గుర్తిస్తూ బీసీలు మిగతా అన్ని వర్గాల వారు ఆరాధించే కాటమరాజు దేవస్థానం యొక్క ప్రశస్తిని తెలుసుకొని కాటమరాజు జిల్లాగా నామకరణం చేయడం సబబుగా ఉంటుందన్నారు. ఒక బీసీ పేరైన ఒక జిల్లాకు పెట్టినటువంటి ఘనత ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వానికి సమకూర్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, దర్శి, ఒంగోలు నియోజకవర్గాలకు చెందినటువంటి యాదవ సోదరుల సమావేశంలో ఈనెల 16వ తేదీన సుమారు పదివేల మందితో యాదవ కార్తీక వనభోజనాలను నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, కేతన్ శ్రీనివాస్ యాదవ్, మార్కాపురం నియోజకవర్గానికి చెందిన మూరబోయిన బాబురావు యాదవ్, గొర్ల గాలయ్య యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, కందిర నాసరయ్య యాదవ్, యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, తోకల ఎల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడిని ఖండించిన ఎంఆర్పీఎస్ నాయకులు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)




చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన సనాతన మనువాది రాకేష్ కిషోర్‌ను దేశ బహిష్కరణ చేయాలి ఎంఆర్పీఎస్ నేత పానుగంటి షాలేంరాజ్ డిమాండ్ చేశారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసేందుకు ప్రయత్నించిన సనాతన మనవాది లాయర్ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేయాలని, రాకేష్ కిషోర్ పై రాజద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయవలసిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ పానుగంటి షాలెం రాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి నెల రోజులు దాటినా దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం ఢిల్లీలో బిజెపి ప్రభుత్వమేనని, కేంద్రంలో కూడా బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉందని జరిగిన సంఘటన పై మన ప్రధానమంత్రి మోడీ కంటితుడపుగా తన ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టడం సరైన విధానం కాదన్నారు. నిజంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థ పై గాని నమ్మకం ఉంటే దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదుకు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో భారతదేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తి వెనుక బిజెపి రహస్య అజెండా ఉందని, ఈ విషయాన్ని భారతదేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ప్రజాస్వామ్యవాదులు గమనిస్తున్నారని, ఇలాంటి చర్యలు ఇదే విధంగా కొనసాగితే ప్రజలు ఓటు ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు. జస్టిస్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలని, అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో ఈ నెల 20న చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడిచర్ల రాజు, నేధరపల్లి జయరాజ్, బుదాల ఆనంద్, కర్ర రాజారత్నం, దుగ్గిపోగు ప్రభాకర్, కుమార్ రాజు, భాస్కర్, రమేష్, ఏసు ప్రసాద్, రూపస్, శ్యాం, రమేష్ బాబు, జకరయ్య, రత్నం, చిన్న, శేఖర్, విజయ్, ఖాసీం, తదితరులు పాల్గొని చలో ఢిల్లీ మహా ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# మెకానికల్ ఇంజినీరింగ్‌లో అవకాశాలు అపారం

**ఎఫ్‌డీపీ కార్యక్రమంలో ఇస్రో మాజీ సైంటిస్ట్ టిఎస్ రఘురామ్**

**క్విస్, ఏఐసీటీఈ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డవలప్ మెంట్ ప్రోగ్రామ్**

**మెకానికల్ ఇంజినీరింగ్ లో వివిధ అంశాలపై శిక్షణ**

**ఆన్ లైన్ లో పాల్గొన్న 150 మంది ఉపాధ్యాయులు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్ డీపీ) నిర్వహించారు. "మెకానికల్ ఇంజనీరింగ్ ఫర్ మోడ్రన్ వరల్డ్" (నెక్ట్స్ జనరేషన్ మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్) అనే అంశంపై ఈ ఎఫ్ డీపీ జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి తెలియజేశారు. వారం రోజుల పాటు ఆన్ లైన్ లో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది ఉపాధ్యాయులు పాల్గొని మెకానికల్ ఇంజనీరింగ్ లోని వివిధ అంశాలు, టెక్నాలజీ, కంప్యూటర్లతో అనుసంధానం, భవిష్యత్తులో రాబోయే విప్లవాత్మక మార్పులు, సంభవిస్తున్న మార్పులకు తగ్గట్లుగా ఉపాధ్యాయుల సంసిద్ధత పై శిక్షణ పొందారు. వారం రోజుల పాటు జరిగిన ఈ ఎఫ్ డీపీ కార్యక్రమంలో ఐఐటీ, ఎన్ ఐటీ, ఇస్రో, డీఆర్ డీవో, ఎన్ ఎమ్ ఎల్, వివిధ అంతర్జాతీయ సంస్థలకు చెందిన నిపుణులు ఈ ఎఫ్ డీపీలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో ఇస్రో మాజీ సైంటిస్ట్ టిఎస్ రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సరికొత్త టెక్నాలజీలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. రానున్న రోజుల్లో మెకానికల్ ఇంజినీరింగ్ లో అవకాశాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు. దానికి తగ్గట్లుగా ఉపాధ్యాయులు టెక్నాలజీలో శిక్షణ పొందాలని అన్నారు. ఇలాంటి ఎఫ్ డీపీలు ఎంతో దోహద పడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, వివిధ విభాగాలకు చెందిన హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి మెకానికల్ హెచ్ వోడీ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ కన్వీనర్‌గా, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ కో కన్వీనర్ గా వ్యవహరించారు.

# ఉర్దూ మీడియం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ వారు పంపిణీ చేసిన 10వ తరగతి ఉర్దూ మీడియం స్టడీ మెటీరియల్ ను ఉప విద్యాశాఖాధికారి ఎం శ్రీనివాసులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా డివైఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ, సంబంధిత స్టడీ మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు బహుళ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల వైజ్ఞానిక స్థాయిలను అంచనా వేస్తూ, అభ్యసన మెళుకువలను, నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు టి అబ్దుల్ సత్తార్, టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వై వీరనారాయణ, పీడీ ఎస్ సుబ్రమణ్యం, సిఆర్పీ మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల పై ఆకస్మిక దాడులు

# 10 మద్యం బాటిల్స్ సీజ్-ఒకరు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)

కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అర్ధవీడు మండలం చెర్లో దొనకొండ గ్రామ బస్ స్టాప్ వద్ద అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్నాడని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడులలో సదరు వ్యక్తి వద్ద మొత్తం 10 లిక్కర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగిందిగా, చెర్లో దొనకొండ గ్రామంలో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన, అక్రమంగా మద్యం తరలించిన లేదా నిల్వ ఉంచిన,మద్యం విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఎవరైనా సమాచారం ఇచ్చిన పక్షంలో వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ కే. ప్రేమ్ కుమార్ మరియు సిబ్బంది జి. రంగనాయకులు, శివాజీ, భాష, సంషీర్, పాల్గొన్నారు.

# శ్రీశైలాన్ని కలుపుకొని మార్కాపురం జిల్లాను ప్రకటించాలి

**కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలి**

**రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ డిమాండ్**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 10)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా శ్రీశైలాన్ని కలుపుతూ మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని, జిల్లాకు కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపడం ద్వారా జిల్లాకు ఆదాయం ఉంటుందన్నారు. అలాగే కాటమరాజు ప్రకాశం జిల్లాకు చెందిన 13వ శతాబ్దపు యోధుడు, దీనికి సంబంధించిన అనేక కథలు, శాసనాలు జిల్లాలో ఉన్నాయి. ఆయన ముఖ్యంగా కనిగిరిని పరిపాలించాడని చెబుతారు. కనిగిరి కోట, బావులు ఆయనతో ముడిపడి ఉన్నాయి. ప్రస్తుతం కూడా ఆయన పేరు మీద తిరునాళ్లు జరుగుతాయి. కావున చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాటమరాజు పేరును జిల్లాకు నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# భూముల ఫ్రీ హూల్డ్ నిషేధం కొనసాగించాలి

## నిషేధం రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 10)
ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను ఫ్రీ హూల్డ్ నిషేధం నుండి తొలగించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమైందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. సోమవారం హనుమంతునిపాడులో ఫ్రీ హెూల్డ్ భూముల నిషేధం రద్దు – పేదలపై ప్రభావం అనే అంశం మీద జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండి జరిగిన అనేక భూ పోరాటాల ఫలితంగా 1955లో భూసంస్కరణల చట్టం వచ్చిందని తెలిపారు. అలాంటి చట్టాల తోటి వ్యవసాయ కార్మికులకు, భూమిలేని పేదలకు భూమి పంచబడిందని అన్నారు. అలా పేదల చేతుల్లో భూమి చేరగానే వాళ్ల జీవన విధానంలో మౌలికమైన మార్పులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు కానీ గ్రామీణ ప్రాంతాల్లోని పెత్తందారులు అదిరించి బెదిరించి దౌర్జన్యాలకు పాల్పడి ఆ భూముల్ని కబ్జా చేశారని అన్నారు అటువంటి పరిస్థితుల్లో పేదలకు ఇచ్చిన భూములు వారికే చెందే విధంగా చట్టం కావాలని చేసిన పోరాటాలతో 1977 లో అసైన్డ్ భూముల బదిలీల నిషేధం చట్టం (9/77 పిఓటి యాక్ట్) వచ్చిందని తెలిపారు. ఆ చట్టం వచ్చాక భూముల అక్రమాలు కొంత ఆగిన చట్టంలో ఉన్న రుసుగులను ఆశరా చేసుకొని పేదల భూములు అధికార పార్టీలకు చెందిన నేతలు గ్రామీణ భూస్వాములు బలవంతంగా రాజేశారని అన్నారు ప్రభుత్వ లెక్కల ప్రకారమే ప్రకాశం జిల్లాలో 1.36 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములు డీకే భూములు అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. అన్యాక్రాంతమైన భూములపై సమగ్ర విచారిందరిపై పేదలకే ఆ భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అనేక దశాబ్దాలుగా పోరాడుతున్నదని తెలిపారు. పేదల భూములు కాపాడాలనే మాట విస్మరించి భూ ఆక్రమణదారులకు అండగా నిలిచే చర్యలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 2023 డిసెంబర్లో జీవో ఎంఎస్ నెంబర్ 596 (రెవిన్యూ ల్యాండ్స్ ) వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు ఆనాడు ఈ జీవోను వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ ఈరోజు అదే జీవోను అమలు చేస్తున్నదని అన్నారు ఈ జీవో ప్రకారం ఇప్పటివరకు పేదల చేతుల్లో ఉన్న ఆ సెండ్ భూములు అమ్ముకోవచ్చు కొనవచ్చు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చునేటువంటి అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. అసైన్డ్ భూముల ఫ్రీ హూల్డ్ నిషేధం రద్దు చేయడం అంటే పేదల చేతుల్లో భూములు లేకుండా చేయడమేనని సంపన్నులకు ప్రభుత్వ భూములు పేదల భూములు అడ్డగోలుగా కట్టబెట్టటమేనని ఆయన విమర్శించారు. ఇప్పటికీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈ ఆలోచన విరమించుకోవాలని, భూమి లేని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో పేదల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని, అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు, పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. వేములపాడులో నివాసం ఉంటున్న పేదల ఇళ్ల స్థలాల తొలగింపును ఆపాలని కోరారు. అనంతరం ప్రదర్శనగా తాసిల్దార్ ఆఫీస్ వద్దకు వెళ్లి ధర్నా చేపట్టి, తహసిల్దార్ కు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం కత్తి ఏబు అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు ఎస్ వెలుగొండయ్య, డి ప్రేమ్ కుమార్, మల్లెల వెలుగొండయ్య, యం ఇజ్రాయిల్, గూడూరు కొండయ్య, పుస్తెల రాజారావు, ధారా నాగార్జున, గురునాథం రాములు, బోతలపాటి చిట్టి, గోన ఆంద్రి, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్ర పర్యటనతో విజ్ఞానం వినోదం

## హెచ్ఎం భాస్కర్ నాయుడు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)
క్షేత్ర పర్యటనలతో వినోదాన్ని, విజ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవుల భాస్కర్ నాయుడు అన్నారు. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని ఎన్ఆర్ తురిమెల్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక వీరభద్ర స్వామి ఆలయ ప్రాంతంలో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా పచ్చని పంటపొలాలను,పరీవాహక ప్రదేశమైన గుండ్లకమ్మ వాగును, పవిత్ర ఆలయ నిర్మాణాలను తిలకిస్తూ ఆనందానుభూతులను పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలను చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పంట పొలాల పరిరక్షణ, నీటి వనరుల లభ్యత, పురాతన ఆలయాల నిర్మాణ తీరుతెన్నులను పరిశీలించి సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలను అవగాహన చేసుకున్నారని, క్షేత్ర పర్యటనలో అనుభూతులు చిరకాలం గుర్తుంటాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి లక్ష్మమ్మ, సిఆర్పీ అనురాధ, వంట నిర్వాహకులు ఆదెమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.






# తనిఖీ అధికారులకు సూచనలు చేసిన కలెక్టర్ వి వినోద్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 10)
మొంథా తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను తనిఖీ చేసి అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పలు సూచనలు చేశారు. మొంథా తుఫాను వలన దెబ్బతిన్న పంట పొలాలు, కాలవుల సందర్శన, నష్టాల అంచనా, కేంద్ర బృందం బాపట్ల జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కారంచేడు మండలంలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోలుత కారంచేడు మండలం, కారంచేడులో దెబ్బతిన్న పంట పొలాలను, కొమ్మురు కాలువకు గండి పడిన ప్రాంతంను ఆయన పరిశీలించారు. తదుపరి స్వర్ణ గ్రామంలో స్వర్ణ కాలువ పొంగి కొమ్మూరు కెనాల్లో కలిసిన ప్రాంతంను ఆయన పరిశీలించారు. అనంతరం కప్పల వాగు, పర్చూరు వాగులకు గండ్లు పడిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలనకు మంగళవారం విచ్చేయుచున్న కేంద్ర బృందం పర్యటన కు సంబంధించి రూట్ మ్యాప్ తయారుచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, డ్రైనేజీ ఈఈ మురళీకృష్ణ, కారంచేడు తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఇరిగేషన్ డ్రైనేజీ శాఖ డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు వర్చువల్‌గా ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 10)
యర్రగొండపాలెం మండలం గంగపాలెం వద్ద నేడు సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో జంగిల్ క్లియర్ చేయించారు. ఈ ప్రాంతాన్ని నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, తహసిల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, టిడిపి నాయకులు సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భరద్వాజ మాస్టారు విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే దామచర్ల




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)
ఒంగోలు లాయర్ పేట షిరిడీ సాయి బాబా మందిరం నందు సోమవారం నిర్వహించిన ఎక్కిరాల భరద్వాజ మాస్టారు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. కుర్తాళం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వర నంద భారతీ మహాస్వామి వారి కరకమలములచే ఆవిష్కరించబడిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సాయిబాబా వారిని దర్శించుకున్న ఆయన ఎక్కిరాల భరద్వాజ మాస్టారు విగ్రహానికి ప్రత్యేక హారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూట్ బ్యాగుల శిక్షణా తరగతులు ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 10)
ఎంఎస్ఎంఇ-సిబిటీడీ వారి ఆధ్వర్యంలో 20 రోజుల ఇఎస్‌డిపి-ఆర్ఎఎంపి శిక్షణా కార్యక్రమం పొదిలిలోని స్టెచ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల నుండి 50సంవత్సరాల వయస్సు గల 60 మంది యువతి యువకులకు జ్యూట్ బ్యాగ్ తయారీ పై శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యూట్ బ్యాగ్ తయారీ పై శిక్షణతో పాటు వ్యాపార అభివృద్ధి, వ్యవస్థాపన పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఎంఎస్ ఎంఇ-సిబిటీడీ ప్రిన్సిపల్ డైరెక్టర్ విజయ్ క్రిష్ణ కాంత్ ఆదేశాలతో శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సీబిటీడీ కన్సల్టెంట్ సయ్యద్ హంజాల్ హుస్సేన్, ఏపీజీబీ ఫీల్డ్ అసిస్టెంట్ అర్షద్, మాస్టర్ ట్రైనర్ రవీంద్ర, స్టెచ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ జి సుమలత హాజరయ్యారు. శిక్షణ తీసుకోవడానికి మహిళలు ఆసక్తిగా హాజరయ్యారు.

# నూతన రామాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి



## మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 10)

గుడ్లూరు మండలం సాలిపేట గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ శంకుస్థాపన మహెూత్సవ కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం భూములను ఇచ్చిన ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న రామాలయ శంకుస్థాపనకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై పూజలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండో సోలార్ వంటి భారీ పరిశ్రమలు నెలకొన్నాయని చెప్పారు. ఆ కంపెనీల కోసం భూములు త్యాగం చేసిన రైతుల కోసం అన్ని హంగులతో కూడిన పునరావాస కాలనీలు నిర్మిస్తున్నామని, వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలలో కనీస సదుపాయాలు



కూడా లేకపోయినా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులను కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. రామయ్య తండ్రి చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు, పార్టీ నాయకులు, మహిళలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, పార్టీ నాయకులు చేపల రమణయ్య, అట్ల కోటయ్య, ఆవుల శ్రీను, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం గద్దగుంట శీను, రావూరి వేణు పువ్వాడ వేణు, దామా వెంకటేశ్వర్లు, మహిళలు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంది



## బాబు, జగన్, పవన్ లు ముగ్గురు ముగ్గురే
## రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న దుష్ట త్రయం
## ఓట్ చోరీ ద్వారానే ఎన్డీఏ కూటమి
## దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది
## ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, చంద్రబాబు జగన్ పవన్ ముగ్గురు ముగ్గురేనని, మోడీకి తొత్తులుగా మారి రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, వారి స్వార్ధ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని అదోగాత్తి పాలు చేస్తున్నారని, ఓట్ చోరీ ద్వారానే! బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి దేశంలో వివిధ రాష్ట్రాల్లో అధికారంలో కొచ్చిన విషయం రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల కమిషన్ చేసిన అక్రమాలు బయట పెట్టడంతో అర్థమవుతుందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి నేడు ఒంగోలు నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని చంద్ర బాబుని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా కంటక పాలనలు కొనసాగుతున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగడం లేదని, దేశంలో విలువైన ఆస్తులను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని, చివరకు ఎల్ఐసి నీ సైతం అదానికి అప్పగించే పరిస్థితి ఏర్పడిందని మస్తాన్‌వలి అన్నారు. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన మంత్ర తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్రంలో దాదాపు 20 లక్షల పైగా వరి, సబ్జా జొన్న, పత్తి, మిరప బొప్పాయి అరటి లాంటి పంటలు దెబ్బతిన్నాయని ఒక్కొక్క ఎకరాకి సుమారుగా లక్షకు పైగా పెట్టుబడి నష్టం సంభవించిందని ఆయన అన్నారు. అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి అందరూ ఐక్యంగా పనిచేసే రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల్ని అన్ని స్థానాల్లో పోటీ చేసే విధంగా కృషి చేయాలని,పార్టీని సమస్తాగతంగా మండల మరియు గ్రామస్థాయిలో నిర్మాణం చేపట్టడానికి కృషి చేయాలని ఈ నెల 20వ తేదీ నాటికి మండల కమిటీలు ,అనుబంధ సంస్థలు కమిటీల కార్యవర్గాలు పూర్తిచేయాలని ఆయన కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఒంగోలు పార్ల మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల లోనీ అన్ని మండల పట్టణ, డివిజన్ కమిటీలు ఏర్పాటుకి నియమించిన నియోజకవర్గ మండల పార్టీ పరిశీలకులు నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి కమిటీలు పూర్తి చేయాలని ఆయన కోరారు. అలాగే జిల్లాలోని ఎలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి 4000 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, మార్కాపురం మెడికల్ కళాశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పూర్తి చేయాలని, మార్కాపూర్ కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లాలో త్వరలోనే ప్రకటించాలని, జిల్లాలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, గత ప్రభుత్వ హ్యాములో మూతబడిన జిల్లా పాల కేంద్రాన్ని వెంటనే తెరిపించాలని ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఏపీసిసి ప్రధాన కార్యదర్శి ఇదా సుధాకర్‌రెడ్డి, కేకేసి రాష్ట్ర అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ ఉద్దండి మల్లికార్జున్, ఒంగోలు, కనిగిరి, కొండేపి, యర్రగొండపాలెం నియోజకవర్గాల సమన్వయ కర్తలు బి ఆర్ గౌస్, దేవరపల్లి సుబ్బారెడ్డి, శ్రీపతి సతీష్, పాలపర్తి విజేష్ రాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మద్రాసుల ప్రవీణ్, దాసరి రవి, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంటుగుంట సుబ్బారావు, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ చైర్మన్సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధీర్ వర్మ, జిల్లా పార్టీ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ బొడ్డు సతీష్, సభ్యులు కృష్ణబాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు కాకర్లపూడి వేణు, పాలంక రెడ్డి, ప్రధాన కార్యదర్శి లు ఇరిగినేని వెంకట నరసయ్య, పయనం మధు, జాకబ్, షేక్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.







# జమ్ములదిన్నె సుబ్బయ్యకు నివాళులు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 10)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎజిటిఎస్ఎస్, ఎజిటియుపిఎస్ఎస్ నాయకులు ఆదివారం మృతిచెందిన జమ్ములదిన్నె సుబ్బయ్య భౌతిక ఖాయంను సోమవారం సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, రాష్ట్ర ఏజిటియుపిఎస్ఎస్ ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, ప్రకాశం జిల్లా యూత్ కన్వీనర్ బోయిళ్ళ రోషన్ బాబు, కుమారుడు (స్కూల్ అసిస్టెంట్) ఎజిటియుపిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జమ్ములదిన్నె శేషయ్యకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కేడబ్ల్యూఏ



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 10)

కందుకూరులో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కందుకూరు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యుఏ) యూనియన్ నాయకులు కందుకూరు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యూఏ) యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరులో జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తారని పలుసార్లు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారు తెలిపారు. కందుకూరులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమం తో పాటు అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వారికి నివేశన స్థలాలు మంజూరు చేసి గృహాలను నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కేజేడబ్ల్యూఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్‌పేరు రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె కృష్ణ, కోశాధికారి చక్కా కేశవరావు, సభ్యులు ప్రభాకర్, ఎన్ కృష్ణమోహన్, శ్రీకాంత్, మాధవరావు, తదితరులు ఉన్నారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 10)

మండలంలో సుమారు 800 మంది 10వ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల్లో వసతులు పరీక్షించడానికి వచ్చినట్లు జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. గత సంవత్సరం 8 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్లు, ఈ సంవత్సరం కూడా నిర్వహించడానికి కావలసిన బల్లలు, లైట్లు, ఫ్యాన్లు, నీటి సరఫరా, లాంటి వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా చూడాలని ఆయన ఎంఇఓలను ఆదేశించారు. సమ్మేటివ్ పరీక్షలు కూడా పగడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఇఓ ఆంజనేయులు, పుల్లలచెరువు ఎంఇఓ ఇందిరా ప్రసాద్, బాదరయ్య, కొల్లయప్ప, పెద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 10)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎస్ హరిత ఇంటర్నేషనల్ అకౌంటింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సమాజంలో అకౌంటింగ్ ప్రొఫెషన్ కి ఉన్న కెరీర్ ఆపర్చునిటీస్ గురించి విద్యార్థులకు వివరించారు. వాణిజ్యశాస్త్ర అద్యాపకులు ఎస్ హరిత ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే ప్రాముఖ్యతను, దాని చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్విస్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

ఒంగోలు క్విస్ ఫార్మసీ కళాశాల, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. దాంట్లో భాగంగా వారం రోజుల పాటు స్థానిక వెంగముక్కపాలెంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటిరోజు సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోల్ మేయర్ గంగాడ సుజాత పాల్గొని సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులను ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగం చేసి, వారికి సేవాగుణం అలవాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మేయర్ ఈ సందర్భంగా అన్నారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ ఎస్ కేసి ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, విద్యార్థుల్లో సేవా భావం పెపొందించడం కోసం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వెంగముక్కపాలెంలోని రోడ్లను విద్యార్థులు శుభ్రం చేసి, శుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనామూర్తి, స్టెప్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు









**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు**
**పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన ఎస్పీ**
**బందోబస్తు సమయంలో విధుల పట్ల**
**పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 10)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం పీసీ పల్లి మండలం గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో మధ్య, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఈ) పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో సోమవారం బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తు ఏర్పాట్ల పై మాట్లాడుతూ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి తప్పనిసరిగా హాజరై ఉండాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, పైలాన్, సభా ప్రాంగణం ప్రాంతాల పరిసరాల్లో విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే వివిఐపి, విఐపి వాహనాలను కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. బందోబస్తు సమయంలో డ్రోన్లు, సీసీ కెమెరాల సహాయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా సూచించారు. రూటు బందోబస్తు విధులలో ఉన్న సిబ్బంది ఏదైనా సమస్య ఏర్పడినట్లయితే వెంటనే సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇద్దరు ఏఎస్పీలు, ఎనిమిది డిఎస్పీలు, 20 సీఐలు, 49 ఎస్ఐలతో పాటు మొత్తం 800 మంది పోలీసులు, హెూం గార్డులు, ఇతర భద్రతా సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ఆరు ప్రత్యేక మొబైల్ బైక్ పెట్రోలింగ్ టీమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా స్థలి వరకు ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కాన్వాయ్ ప్రారంభం నుండి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంతవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, క్రమపద్ధతిలో బందోబస్తు నిర్వహిస్తూ పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 10)

ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా ఉన్న కోస్టల్ ప్రాంతంతో పాటు అనుమానాస్పద ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ల సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోస్టల్ కారిడార్ ప్రాంతంలో తనిఖీలు ముమ్మరం చేశారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే వేంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, చేపలు వేటకు వెళ్ళే మత్యకారులను ఆదేశించారు. అదే విధంగా కోస్టల్ ప్రాంతంలో వేటకు వెళ్ళినప్పుడు కొత్త బోట్లు కనిపిస్తే వేంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. దేశంలో అరాచక శక్తులు విధ్వంసం సృష్టించి దేశ ఐక్యతను దెబ్బతిసే విధంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిని దేశం నుండి తరిమికొట్టాలని మత్యకారులకు పోలీసు సిబ్బందికి ఆదేశించారు.

ప్రధాన దేవాలయాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్లు, బస్సులు, పార్సిల్ కార్యాలయాలు, షాపులతో సహా ప్రతి ప్రదేశంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. రైల్వే స్టేషన్‌లు, ప్లాట్‌ఫారాలు, పరిసర ప్రాంతాలను బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి. జిల్లాలోకి వస్తున్న ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, మాల్స్, పార్కింగ్ ప్రదేశాలతో సహా రద్దీగా ఉండే ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికపై నిఘా ఉంచారు. ఈ తనిఖీల్లో బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పాటు ఏఆర్ సిబ్బంది, సివిల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పద వాహనాలు, వదిలివేయబడిన వాహనాలను, అనుమానస్పద వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా తనిఖీలు చేపట్టారు. ప్రజలు ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే భయపడకుండా పోలీసులు చేపడుతున్న భద్రతా చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పేదలకు వైద్యం, విద్య అందకుండా సీఎం చంద్రబాబు కుట్ర

**చంద్రబాబు, లోకేష్, పవన్ ఏడాది దుబారా ఖర్చుతో కాలేజీలు కట్టేయొచ్చు**
**మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి లేఖలు రాయడం దుర్మార్గం**
**జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు బూచేపల్లి,**
**మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకట్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 10)**

కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు ప్రజల ఆస్తిని ధారాదత్తం చేస్తోందని దర్శి ఎమ్మెల్యే జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మార్కాపురం మండలంలోని రాయవరం, ఏమనుకోట గ్రామాలలో కోటి సంతకాల సేకరణ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ఒకేసారి 17 వైద్య కళాశాలలు నిర్మించడానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కగానే మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు నిలిపేసి పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి సీఎం చంద్రబాబు జేబులు నింపుకోవడానికి కుట్ర చేవారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ చేతగానితనం వల్ల గడిచిన రెండు విద్యా సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ 2,450 మెడికల్ సీట్లను కోల్పోయిందని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్య అందడం ఇష్టం లేదన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ఏకంగా వైద్య కళాశాలకు సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖ రాసిన దుర్మార్గుడు సీఎం చంద్రబాబు అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత నెల రోజులుగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోరాడుతున్నా చంద్రబాబు చెవికెక్కించుకోవడం లేదన్నారు.ప్రజల సొమ్ముతో గాలికి తిరుగుతున్నారు.ప్రజల సొమ్ముతో కూటమి నాయకులు హైదరాబాద్ టు గన్నవరం ఎయిర్పోర్టుకు విమానాల్లో షటిల్ సర్వీస్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి విమర్శించారు. వీరు ఒక ఏడాదిలో దుబారా చేసిన ప్రజా ధనంతో వైద్య కళాశాలలన్నీ పూర్తి చేసి ప్రభుత్వమే నడిపేలా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. ఒక వైపు వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ.. దీనిపై ప్రజల దృష్టిని మరలించడానికి నకిలీ మద్యం పేరుతో వైఎస్సార్ సీపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం చంద్రబాబు దివాళాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలను మభ్యపెట్టడం సాధ్యం కాదని, రెండు ప్రభుత్వా మధ్య తేడాను వారు గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు చేసిన మంచిని, ప్రస్తుత ప్రభుత్వ తీరును కూడా గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తమ నియోజకవర్గాల్లోనే పనులు సక్రమంగా చేసుకోలేకపోతున్నారని, ప్రజలకు వారు ఇంకేం చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, ఏపిఐఐసి మాజీ ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చెంచిరెడ్డి, రాష్ట్ర మాజీ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 10)**

పీసీ పల్లి మండలం, లింగన్నపాలెంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పార్క్ దగ్గర ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి సభా వేదిక, గ్యాలరీలు, పార్కింగ్ ఏరియా, తదితర ఏర్పాట్లు పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ముఖ్యంగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా కనిగిరి నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. తమలో ఉన్న ఆలోచనలకు యువత పదునుపెట్టి ఆచరణలో పెడితే ఎన్నో ఆవిష్కరణలకు ఆస్కారం కలుగుతుందన్నారు. నిరంతర కృషితో తాము ఉన్నతస్థానానికి ఎదగడమే కాకుండా, పదిమందికీ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కొత్తగా ప్రారంభించబోయే ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా రాబోయే రోజుల్లో లక్షల మంది జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మేడా మల్లికార్జున, గుమ్మ శివ పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలి

**జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 10)**

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన అప్పటికప్పుడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులకు ఆయన పురమాయించారు. పీజీ ఆర్ ఎస్ లో 218 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. తొలిసారిగా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించి వారి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఎవరైనా రెండు పర్యాయాలు దాటి అర్జీలు ఇస్తే నమోదు సమయంలోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. గతంలో వారిచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు వస్తాయన్నారు. ఆ క్రమంలోనే ఒక విశ్రాంత ఉద్యోగి కె వెంకటప్రసాద్ పీజీఆర్ఎస్ కు వచ్చి 8 అర్జీలు ఇచ్చారని తెలిపారు. వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులంతా మీ పరిధిలోకి వచ్చిన అర్జీని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేతలకు నిత్యవసర సరుకులు, పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఇవ్వలేదనే ఫిర్యాదులు రాకూడదన్నారు. విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి ర్యాంప్, రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. లిఫ్ట్ సాలభ్యం ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.